కథానిక

# గండం

వసంత శర్మ

అమ్మాయి పుట్టిందని పుత్తరం రాగానే అదిరిపోలేదు ఆదినారాయణ.

– మురిసిపోయాడు. పుత్తరాన్ని ముద్దెట్టుకున్నాడు. ఒకటికి పాతికసార్లు చదివేడు. అంతటితో ఆగలేదు. కొలీగ్స్ సందర్శి వున్న పాళాన టీస్టాల్ కి లాక్కుపోయాడు.

'కంగ్రాట్స్ .... కంగ్రాట్స్' అంటూ అందరూ అభినందనలు తెలిపేరు.

''రియల్లీ యు ఆర్ ఎ లక్కీ ఫెలో'' అంటూ భుజం చరిచారు – తేనీరు చప్పరిస్తూ.

ఆదినారాయణకి అనంత మంత సంతోషం కల్గింది. టీ స్టాల్ నుంచి బైటికొస్తూ –

''అసలందరూ మొగ పిల్లాడే పుడతాడన్నారు. నాకు మాత్రం ఆడపిల్లనే నమ్మకం. మా మిసస్ కూడా నాతో బెట్ కాసింది. ఆఖరికి నేనే గెల్చాను ?'' అంటూ తన పుత్రికా జనన వృత్తాంతాన్ని విన్నవించేడు ఆదినారాయణ.

''కానీవోయ్ ! ఈ ఖుషీలో ఓ పది రోజులు సి. యల్. తీసుకో. బారసాలా అన్నీ అయిన తర్వాత టుంబసమేతంగా రా !'' అని తాను అడక్క ముందే ఆఫీసరు గారు లీవు గ్రాంటు చేసేసారు.

ఆదినారాయణకి ఆనందపుటంచులు తగిలేయి –

ఇంతవరకు ఏనాడూ తను అడగందే, అందునా కింద పెట్టీ మీద పెట్టీ ఏవో కంపాషనేట్ గ్రౌండ్సు సృష్టించందే లీవివ్వని ఆఫీసరు ఇవాళ తానుగా తనే పిల్చి ఇచ్చాడంటే ఏం వనుకోవాలీ ?

– భార్య వేవిళ్ళతో వేధిస్తే మూడో నెలనే ఆమెను పుట్టింటి దగ్గర వదిలొచ్చాడు. వచ్చిన పది రోజులకే ఆమె పుత్తరం రాసింది —

''డాక్టరు ఇప్పట్నుంచే మీకు దూరంగా వుండొ నన్ను వెంటనే తీసుకెళ్ళండి. ముక్కో మూలిగో మీ దగ్గరే పడుంటాను'' అంటూ.

ఆదినారాయణ వెంటనే లీవుకోసం అప్లయి చేసాడు.

ఆఫీసరు 'నాట్ గ్రాంటెడ్' అని రాసి పారేసాడు.

పదిహేను రోజుల తర్వాత మళ్ళీ ట్రై చేశాడు. కానీ అప్పటికింకో సమస్య వచ్చిపడింది.

— ఆ మహా పట్టణంలో అద్దె కొంప దొరకలేదు. మరిప్పుడు కడుపుతో వున్న భార్యను తీసుకొచ్చి ఎక్కడ పెట్టుకోవటం ?

లీవుకోసం ఆఫీసర్నడిగి లేదనిపించుకునే కన్నా భార్యకు కొంప దొరకలేదని రాస్తే! ... రాస్తే ఏమిటి ? రాసేసాడు.

గడిచిన ఏడు నెలల్లోనూ రెండు సార్లు మాత్రమే భార్యదగ్గర కెళ్ళగల్గాడు – 'ముష్టి రెండ్రోజుల' లీవు తీసుకుని.

— అటువంటి దిప్పుడు ఆఫీసరు అడక్కుండానే లీవిచ్చాడంటే ఏం వనుకోవాలీ ?

ఏదో ఒకటనుకోవాలి. అంతే?

'పాప పుట్టిన వేళా విశేషం.' అని అందరూ అంటుంటే తనూ అనుకున్నాడు ఆదినారాయణ.

లంచ్ చేసి బైల్దేరేడు.

నాలుగ్గంటల బస్సు ప్రయాణంలో తన 'చిన్న కుటుంబం చింతలులేని కుటుంబం' గురించి కనవలసిన కలలన్నీ కనేసాడు. పాప తన పాలిటి 'లక్ష్మి' అనీ, 'అదృష్టదేవత' అనీ మురిసిపోయాడు. భార్యకి బమలుతనే 'కు. ని. ఆప్రేషను, చేయించు కోటానికి నిశ్చయించు కున్నాడు. ఒక పిల్లాడు, ఒక పిల్ల. ఇంకేం కావాలి ?

బస్సుదిగి ఇంటికెళ్ళాడు. భార్య ఆస్పత్రిలో పురుడు పోసుకున్నదట. గుమ్మంలోనే, బావమరిది ఎదురొస్తూ–

"బావగారూ! పాప ప్రేగు మెళ్ళో వేసుకు పుట్టిందట. నక్షత్రం గూడా మంచిది కాదట. మీరూ నేనూ నూనెలో మొహం చూడాలట. పెద్ద శాంతి చేయించాలట" అని.

జావకారిపోయాడు ఆదినారాయణ. ప్రయాణం బడలిక మరింత ఎక్కువైంది. ఉత్సాహం 'హుష్' న ఎగిరిపోయింది.

వెంటనే కూతుర్ని చూడలేక పోయినందుకు విచారించినా, గండాలమీదా దోషాలమీదా నమ్మకమున్న ఆదినారాయణ, బంధు వర్గం ద్వారా పాపరూపు రేఖల్ని మనో నేత్రం గుండా చూశాడు.

తర్వాత దిగులుపడ్డాడు. పాప జన్మనక్షత్రం మంచిది కాదు. పెద్ద శాంతి చెయ్యాలి. లేకపోతే తండ్రి గండంట. ఎంతఖర్చవుతుందో అని విచారిస్తుంటే, ఎనిమిది, తొమ్మిది 'వ'కారా లవ్వచ్చని చెప్పేసారు పురోహితుల వారు.

ఆదినారాయణ గుండె గడగ లాడింది.

అంత డబ్బెక్కణ్ణించి తేగలడు ?

కూతురికి శాంతి చెయ్యకపోతే త కొచ్చే గండం కన్నా ముందీ డబ్బు గండం నుంచి ఎలా బైట పడాలి ? త బద్దలు కొట్టు కున్నాడు ఆదినారాయణ చిటికెడాశతో ...

వెంటనే దగ్గర స్నేహితు లందరి వుత్తరాలు రాసాడు — కష్టాలి చూపించి, గట్టెక్కించ మని చెయి చాస్తూ.

జవాబులు సుముఖంగా వచ్చేయి.

వెంటనే అప్పు పుట్టినందుకు పా అదృష్టాన్ని మరోసారి మెచ్చుకున్నాడ

పదకొండో రోజున —

కూతురికి శాంతి చేయించిన తర్వా బ్రాహ్మడు 'అయురారోగ్య ప్రాప్తిరస్తు' అని దీవిస్తున్నప్పుడు సంతోషాని పగ్గాలు వెయ్యకలేపోయాడు ఆదినా యణ.

కూతురి జన్మ దోషాన్ని, ఏ లోటు లేకుండా రూపు మాపినందుకు ఎంత ముచ్చట పడిపోయాడు.

కానీ ....

ఆ తర్వాతి రోజున శివరాత్రి సముద్ర స్నానాలకు వెళ్ళొచ్చిన ఆదినా యణ డోకులు, విరోచనాలతో అవి మంగా పోరాడి కన్ను మూశాడు శాశ్వతంగా.

"అబ్బే! శాంతి జరగ వలసిన రీతి జరిగితేగా ! అందుకే తండ్రి బ పోయాడు." అనీ, 'పుట్టిన బిడ్డ న జాతకురాల' నీ 'సప్లిమెంటరీ ఎ షన్' రిలీజు చేసింది లోకం.